www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
శుక్రవారం 10 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 223 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్,జనవరి 9 ( వెలుతురు):** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును 2 లో..

## 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:** ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu.telangana.gov.in కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు 2 లో..

## తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్

# బకాయిలను చెల్లించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ

- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడాన్ని తప్పుపట్టిన బండి సంజయ్
- విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు కోట్లాది మంది ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది
- 'ఆరోగ్యశ్రీ', ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుంది
- ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించారు
- కానీ అసలు బిల్లులే చెల్లించకుండా, ఆరోగ్యశ్రీ సేవలే ప్రజలకు అందకుండా చేస్తుండటం ఎంతవరకు సమంజసం?



**హైదరాబాద్ వెలుతురు జనవరి 09:** విద్య, వైద్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణి కోట్లాది మంది తెలంగాణ ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని పేద కుటుంబాల ఆరోగ్యానికి, ఉన్నత విద్యకు భరోసాగా నిలిచిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల పూర్తిగా నీరుకారిపోతున్నాయి. నెలల తరబడి ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఈనెల 10 నుండి రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో 'ఆరోగ్యశ్రీ' సేవలు నిలిపివేస్తున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు విడుదల చేసిన ప్రకటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది పేద ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం బాధాకరం. 2 లో..

## "భూభారతి"కి గవర్నర్ ఆమోదం"

- వీలైనంత త్వరగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెస్తాం
- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:** చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే 2 లో..

## ఫార్ములా కేసులో ముగిసిన కెటిఆర్ విచారణ

- ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- రేవంత్ ప్రశ్నలనే ఎసిబి అడిగిందన్న కెటిఆర్

**హైదరాబాద్,జనవరి9( వెలుతురు):** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ



విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగిసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు

## సంక్రాంతికి టీజీఎస్ ఆర్టీసీ సన్నద్ధం

- తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:** సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి 2 లో..

## మా నాయకుల రక్తం కళ్ల చూశారు

**- ఎంపీ ఈటల రాజేందర్**

- మీరు లోకల్- మేము నేషనల్ జాగ్రత్త అని బీజేపీ నేతల హెచ్చరికలు

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:** మా నాయకుల రక్తం కళ్ల చూసే నీచ ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ నీకు అధికారం ఉంది అనుకుంటున్నావు. నువ్వు అధికారంలో ఉంది అక్కడక్కడే కానీ మేము దేశమంతా ఉన్నామని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు, ఆయన బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుల తో కలిసి పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు, మేం పథకం వేస్తే మీరు ఎవరు మిగలరు. దేశ స్వతంత్రం కోసం రక్త తర్పణం చేసిన వాళ్ళం. మేము తలుచుకుంటే తుక్కుతుక్కు అవుతారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు,దాడులే మీ అజెండా అయితే మేముంకూడా రెడీ అని ఆయన సవాల్ విసిరారు, కాంగ్రెస్ కి పోయే కాలం వచ్చింది. ఒక పార్టీ ఆఫీసు మీద ఇంకో పార్టీ దాడి చేసిన చరిత్ర లేదు. రేవంత్ ప్రభుత్వం ఇంత బలహీనంగా ఉందా ? సీఎం మీరే... హోమ్ మంత్రి మీరే.. అనుభవజ్ఞులైన సీపీ ఉన్నారు, మీ 2 లో..



## తల్లునూర్ గ్రామంలో 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘ రెడ్డి లు



2 లో..

## మొన్న లడ్డూ.. ఇప్పుడు తొక్కిసలాట

- వైకుంఠ ద్వారం కాదు.. వైకుంటానికే పంపారు
- తిరుపతి ఘటనపై మండిడ్డ పిసిసి చీఫ్ షర్మిల
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్



9 లో..



## క్షతగాత్రులకు సిఎం చంద్రబాబు పరామర్శ

- ఘటన ఎలా జరిగిందో భక్తుల నుంచి ఆరా
- వైద్య సేవలపై అధికారులకు సూచన
- టోకెన్ల జారీ ప్రక్రియలో మార్పు చేస్తామని సూచన
- భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడి
- క్షతగాత్రులకు వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని హామీ

9 లో..

## తిరుపతి ఘటనకు ఇవో, ఎఇవోలదే బాధ్యత

- బాధ్యతల నిర్వహణలో ఈ ఇద్దరూ విఫలం
- వీరి తప్పిదాలకు మేం తిట్లు తింటున్నాం
- మృతులు కుటుంబాల ఇళ్లకు వెళ్లి క్షమాపణలు చెప్పండి
- భక్తులకు గంటలోనే దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- తిరుపతిలో మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**తిరుపతి,జనవరి9( వెలుతురు):** తొక్కిసలాట ఘటనకు తితిదే ఈవో, ఏఈవో బాధ్యత తీసుకోవాలని, ఘటనా స్థలిలో ఉన్న పోలీసులు కూడా బాధ్యత తీసుకోవాలని, తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. అధికారులు చేసిన తప్పులకు మేం తిట్లు తింటున్నాం. తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక లేదు. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. భవిష్యత్తులో దుర్ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. వారిద్దరికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలిలోని సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు. 9 లో..

## సంక్రాంతికి టీజీఎస్ ఆర్టీసీ సన్నద్ధం

స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 10, 11, 12 తేదిల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 19, 20 తేదిల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.50 వరకు టికెట్ ధరలను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12 తేదిలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదిల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్‌ఆర్టీసీ సవరించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను www.tgsrtcbus.in వెబ్ సైట్ లో చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

# సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ

(మొదటి పేజీ తరువాయి..)

- మీ ఏడాది పాలనా నిర్వాకంవల్ల రూ.వెయ్యి కోట్లకుపైగా ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయాయి
- మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా ఆరోగ్యశ్రీ సేవలందక పేదలు అల్లాడుతున్నారు
- ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారు
- గత బీఆర్ఎస్ తోపాటు మీ ప్రభుత్వ నిర్వాకంవల్ల రూ.7వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి
- ఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు మూతపడే దుస్థితి
- ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వబోమని కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతుంటే ఏం చేస్తున్నారు?
- మీ చేతగానితనం, నిర్లక్ష్యంవల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడింది
- సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని టోకెన్లు జారీ చేసి నెలలు గడిచినా చెల్లింపులు చేయకపోవడం దుర్మార్గం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం సిగ్గు చేటు
- అవేమైనా బ్యాంకు లోన్లా వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి?
- ఇవ్వాల్సిన సొమ్మును సకాలంలో చెల్లించకపోవడమే కాకుండా... ఓటీఎస్ పేరుతో కోత విధిస్తామని చెప్పడం దుర్మార్గం
- పేదలకు విద్య, వైద్యం అందించే విషయంలో మీరు చేతులెత్తేయడం దారుణం
- 2 లక్షల 75 వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ నుండి రూ.8 వేల కోట్లు చెల్లించి లక్షలాది మంది రోగులను, విద్యార్థులను ఆదుకోలేరా?
- విదేశీ పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు, మూసీ పునరుజ్జీవం, ఫోర్త్ సిటీ పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న మీకు రూ.8 వేల కోట్లు చెల్లించేందుకు మనసు రావడం లేదా?
- పేదల ప్రాణాలంటే మీకెంత చులకన ఉందో, విద్యార్థుల భవిష్యత్తుపట్ల మీకెంత చిన్నచూపు తేటతెల్లమవుతోంది
- తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి
- లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యార్థుల, పేదలతో కలిసి ఉద్యమిస్తాం
- జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 09:**

'ఆరోగ్యశ్రీ' పథకం అమలులో మీరు అనుసరిస్తున్న తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుగా' ఉంది. ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించిన మీరు ఆచరణకు వచ్చేసరికి అసలు బిల్లులే చెల్లించకుండా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను ఇబ్బంది పెడుతున్నారు. పేదలకు ప్రైవేట్ వైద్యం అందకుండా చేయడం ఎంత వరకు సమంజసం? తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దాదాపు పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పాలకులు సైతం ఏనాడూ ఆరోగ్య శ్రీ పథకాన్ని సక్రమంగా అమలు చేసిన దాఖలాల్లేవు. బకాయిలు చెల్లించకుండా పేదలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందకుండా చేస్తూ ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడిచారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరోగ్యశ్రీ బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించడంతోపాటు ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాక ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతున్నారు. మీ ఏడాది పాలనలో దాదాపు రూ.1000 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు నెట్ వర్క్ ఆసుపత్రులు చెబుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు నిర్ణయించిన ధరతో పోలిస్తే సగానికంటే సగం తక్కువ ధరకే ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు నిర్వహిస్తున్నప్పటికీ, ఆ బిల్లులను కూడా నెలల తరబడి చేయకపోవడంతో సిబ్బందికి వేతనాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు, ప్రభుత్వ పన్నులు చెల్లించలేక పోతున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు వాపోతున్నాయి. ఆరోగ్యశ్రీ సేవలందించేందుకు నిరాకరిస్తున్నాయి. మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా సకాలంలో వైద్యం అందక, ఆపరేషన్లు నిర్వహించకపోవడంతో రాష్ట్రంలో అనేక మంది రోగులు మృత్యువాత పడుతున్న సంఘటనలు తీవ్రంగా కలిచివేస్తున్నాయి.

అట్లాగే ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నట్లు కన్పిస్తోంది. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మ సీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు కానీ, ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి.

బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయంబర్స్ మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. దీంతో ఫీజులు చెల్లించే స్తోమత లేక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నారు. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో పై చదువులకు వెళ్లలేక కొందరు, ఉద్యోగాలకు నోచుకోక మరికొందరు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నా ప్రభుత్వానికి పట్టించుకోకపోవడం దారుణం.

ఫీజు రీయంబర్స్ మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా వీటికి సంబంధించిన చెల్లింపులను నేటికీ చేయకపోవడం సిగ్గు చేటు. పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో క్లియర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు వస్తున్న వార్తలను చూసి విస్మయం కలుగుతోంది. అవేమైనా బ్యాంకు లోన్లా? వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి? ఇవ్వాల్సిన సొమ్మును సకాలంలో చెల్లించకపోవడమే కాకుండా... అందులోనూ కోత విధిస్తామని చెప్పడం దుర్మార్గం.

ప్రజలకు సరైన విద్య, వైద్య సేవలు అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత. కానీ ముఖ్యమంత్రి హోదాలో మీరు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరిస్తున్నట్లు స్పష్టం కన్పిస్తోంది. ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిల విలువ రూ.8వేల కోట్ల లోపే. 2 లక్షల 75 వేల కోట్ల రూపాయల బడ్జెట్ రూపొందించిన మీకు అందులో నుండి రూ.8 వేల కోట్లు చెల్లించి లక్షలాది మంది రోగులను, విద్యార్థులను ఆదుకోలేరా? విదేశీ పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు, మూసీ పునరుజ్జీవం, ఫోర్త్ సిటీ పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న మీకు రూ.8 వేల కోట్లు చెల్లించేందుకు మనసు రాకపోవడం శోచనీయం. పేదల ప్రాణాలంటే మీకెంత చులకన ఉందో, విద్యార్థుల భవిష్యత్తుపట్ల మీకెంత చిన్నచూపు ఉందో దీనినిబట్టి తేటతెల్లమవుతోంది. ఇకనైనా పేదల పట్ల మీరు చూపుతున్న వివక్షను విడనాడాలి.

తక్షణమే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులతో, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో సమావేశమై ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యార్థుల, పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

(మొదటి పేజీ తరువాయి..)

## 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు,గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామనీ మంత్రి చెప్పారు,ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు,

## "భూభారతి"కి గవర్నర్ ఆమోదం"

అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని మంత్రి తెలిపారు,రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని , ఈ చట్టంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెవెన్యూ చట్టం -2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారు . భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్ధం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది . గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చిందని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది.ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## మనస్థాపానికి గురై మహిళ ఆత్మహత్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 9**

మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు నరేష్ భార్య రమ్య లు సమీప బంధువుల ఫంక్షన్ కి వెళ్ళగా ఆ ఫంక్షన్ కి వచ్చిన జంగిలి మురళి వ్యక్తి యొక్క గోల్డ్ పోయినదని హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో మురళి రమ్య అనే మహిళపై ఫిర్యాదు చేయగా విచారణ పేరుతో హయత్ నగర్ ఎస్సై మురళి ని పక్కకు కూర్చోబెట్టుకుని మురళి దుర్భాషలాడుతున్న పట్టించుకోకుండా ఇబ్బంది పెట్టడం జరిగింది. మనస్థాపానికి గురైన రమ్య ఆత్మహత్య చేసుకుంది మురళి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమ్య భర్త రాపోలు నరేష్ ఫిర్యాదు చేయగా, విచారణ జరుపుతున్నామని రామన్నపేట ఎస్సై పి మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

# ఫార్ములా కేసులో ముగిసిన కెటిఆర్ విచారణ

దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

# మా నాయకుల రక్తం కళ్ల చూశారు

పార్టీ నాయకులు చేస్తున్న దాడి మీకే తెలియదా ? అంటూ ఎంపీ రాజేందర్ ప్రశించారు,ఇంటెలిజెన్స్ వైఫల్యమా లేక పథకం ప్రకారం చేశారా చెప్పాలి.. లేదంటే మిమ్మల్ని వదిలేది లేదని హెచ్చరించారు, పీఎం స్వయంగా అన్నారు.మీ తిట్లే మా ఆశీర్వాదాలు. మీ తిట్లకు జవాబు అభివృద్ధితో చూపిస్తామన్నారు. పరిపక్వత అంటే అది. మీలాగా చిల్లర పనులు చేసే చిల్లర నాయకులు కాదన్నారు, ఛీ ఈయననా మా సీఎం అని భావన వచ్చింది ,దీనిని డైవర్ట్ చేయడానికే ఇలాంటి దాడులు.మీ మీద ఢిల్లీ నాయకులు కూడా ఏవగింపు వచ్చింది. అపాయింట్మెంట్ కూడా ఇవ్వడంలేదట. వారి మెప్పుకోసం చిల్లర పనులు చేస్తూ చిల్లర గాడిలా వ్యవహరించవద్దని హితవు పలికారు,మా వాళ్ళు కాసం వెంకటేశ్వర్లు, ఆనంద్, నందు గాయపడ్డారు. సంపూర్ణ భాద్యత ప్రభుత్వం వహించాలి. బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేదంటే నిన్ను నిలువరించడం మాకు లెక్క కాదని రాజేందర్ అన్నారు,ఈ రాష్ట్రం అభివృద్ధి కోసం.. ఇక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు మంజూరు చేస్తున్నారు. 2 వేల కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు. కానీ చర్లపల్లి టెర్మినాల్ ఇనాగిరేషన్ కి పీఎం మీటింగ్ కి రాకుండా ఒవైసీ బ్రదర్స్ పక్కన కూర్చోపెట్టుకొని ఫ్లై ఓవర్ ఓపెనింగ్ పోవడమే కాదు.. మోడీ గారిని విమర్శిస్తున్నాడు. కూట్లో రాయి తీయలేనివాడు ఏట్లో రాయి తీస్తాడట. బిఆర్ ఎస్ కూడా పోస్టర్స్ వేశారు ఏమైపోయారు. ఢిల్లీకి వెళ్లి నిధులు అడుగుతారు ఇక్కడ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రజలారా కాంగ్రెస్ వెకిలి చేష్టలు అర్థం చేసుకోండి అని బీజేపీ నేతలు అన్నారు,మేం సహనంతో ఉన్నాం. రాజ్యాంగ విలువలు పాటిస్తున్నాము. దాడులే మీ అజెండా అయితే మేముంకూడా రెడీ. బేషరుతుగా సీపీ, సీఎం క్షమాపణ చెప్పాలి సీపీ మీకు మంచి పేరుంది.. పోగొట్టుకోకండి. ఇదేనా మీ అనుభవం అని వారు ప్రశ్నిం చారు మేము దాడి చేయం.కానీ మామీద దాడి చేస్తే మాత్రం ఊరుకోమని హెచ్చరించారు,ఈ మీడియా సమావేశంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీ సీతారాం నాయక్ ,మాజీ ఎంఎల్సీ రాంచందర్ రావు ,బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,కళ్యాణ్ నాయక్ ,మల్లారెడ్డి ,గోలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీం

వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## తల్పునూర్ గ్రామంలో 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:**

వనపర్తి జిల్లా రేవల్లి మండలం తల్పునూరు గ్రామంలో 33/11kv సబ్ స్టేషన్ కు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని అందుకు కారణం నిరంతర విద్యుత్తు సరఫరా అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని భట్టి విక్రమార్క తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి ,ఎమ్మెల్యే మేఘ రెడ్డి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు,



## తెలంగాణ భవన్ లో మానిటరింగ్ చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:**
తెలంగాణ భవన్ లో బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఏసీబీ విచారణను మాజీ మంత్రి హరీష్ రావు సమీక్షిస్తున్నారు. బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఏసీబీ విచారణ చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ భవన్ లో పలువురు పార్టీ నేతలతో హరీష్ రావు సమావేశమయ్యారు పై ఏసీబీ కేసు విషయంలో మానిటరింగ్ చేస్తున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, రాజయ్య లు ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి ,పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంఎల్సీ కర్నే ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదుష్టకరం

### - శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 9 ( వెలుతురు):**
తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం, బాధాకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, టీటీడీ బోర్డుకు విజ్ఞప్తి.. ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలి. లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భాల్లో అత్యధిక భక్తులు తెలంగాణ, తమిళనాడు నుంచి భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలతో మాట్లాడి అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. గాయపడిన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు పంపించాలని కోరుతున్నాం అని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. హైదరాబాద్‌లో టీటీడీ కార్యాలయం ఉంది. ఇక్కడ బుకింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తదు. టోకెన్లు దొరక్కపోయినా చాలా మంది వెళ్లడంతో తొక్కిసలాట జరిగే అవకాశం ఉంది. కాబట్టి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో టోకెన్లు ఇవ్వాలి. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించాలన్న ప్రతిపాదనను టీటీడీ బోర్డు స్వీకరించినందుకు సంతోషం. తమ వ్యాఖ్యలపై రకరకాల విమర్శలు వచ్చినప్పటికీ మేం అడిగిన దాంట్లో ధర్మం ఉందని న్యాయం చేశారు. తెలంగాణలో చాలా వరకు ప్రతి ఇంటి దైవం వెంకటేశ్వర స్వామి కాబట్టి.. దర్శనాల టోకెన్ల కోసం తెలంగాణలో కూడా కౌంటర్లు ఏర్పాటు చేయండి. తెలంగాణ భక్తులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# టూరిజం కోర్స్ భవిష్యత్ కు బాటలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం
- హెూటల్ మారియట్ లో జరిగిన టూరిజం అండ్ మేనేజ్మెంటు సమావేశం
- పాల్గొన్న మాజీ మంత్రి గంట శ్రీనివాస్ రావు, సినిమా నటుడు అశోక్ లు



( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని హెూటల్ మారియట్ లో సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్మెంట్ 20 ఇయర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఫ్రెషర్స్ పార్టీ -2024 నిర్వహించగా ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే గంట శ్రీనివాస్ రావు , సినీ నటుడు అశోక్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సన్ ఇంటర్నేషనల్ టూరిజం అండ్ మేనేజ్మెంట్ లో నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు,మారుతున్న కాలానికి అనుగుణంగా టూరిజం కోర్స్ లు భవిష్యత్ కి బాటలు వేస్తాయని మంత్రి ప్రభాకర్ అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా టూరిజం పాలసీ తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు, విశాఖపట్నం లో బీచ్,ఆరకు లోయ కొండలు టూరిజం అభివృద్ధి చెందిన విధంగానే తెలంగాణ రాష్ట్రం లో టూరిజం ను మరింత అభివృద్ధి చెందించడానికి ప్రణాలికలు రూపొందించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారులు. ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు,

# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

- గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు
- సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



**హైదరాబాద్, జనవరి 9 ( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫి శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.



## సంపాదకీయం..

# టిటిడి నిర్లక్ష్యానికి పరాకాష్ట !

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా… బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే… బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా… బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

# తిరుపతి ఘటనపై భిన్న వాదనలు

- డిఎస్పీ అత్యుత్సాహంతోనే ఘటన
- తగినంత మంది పోలీస్ సిబ్బంది లేకపోవడంతో దుర్ఘటన



**తిరుపతి,జనవరి 9( వెలుతురు):** పవిత్ర వైకుంఠ ఏకాదశి రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భావించిన వారు టోకెన్లు తీసుకునే లోపే తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన అందరినీ తీవ్రంగా కలిచివేసింది. అసలు ఈ దుర్ఘటనకు సంబంధించి తప్పు ఎవరిదనే దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. టోకెన్లు తమ వరకూ రావేమో అని కొందరు భక్తులు అత్యుత్సాహం ఓ కారణమంటూ కొందరు వాదిస్తున్నారు. అయితే, అధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినా తగిన రీతిలో అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేయలేదని కొందరు విమర్శిస్తున్నారు. పోలీసుల అత్యుత్సాహం కూడా దీనికి కారణమని భావిస్తున్నారు. ఓ సెంటర్ వద్ద భక్తురాలు అస్వస్థతకు గురి కావడంతో డీఎస్పీ గేట్లు తెరవడంతోనే



తోపులాట జరిగిందని ఇప్పటికే టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబుకు అధికారులు నివేదిక అందజేశారు. 'తొక్కిసలాట జరిగినా డీఎస్పీ సరిగా స్పందించలేదు. ఎస్పీ వెంటనే సిబ్బందితో వచ్చి భక్తులకు సాయం చేశారు. అంబులెన్స్ వాహనాన్ని టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడు. 20 నిమిషాలైనా అతను అందుబాటులోకి రాలేదు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారు.' అని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను టీటీడీ ఛైర్మన్ సహా ఈవో, జేఈవో, ఇతర అధికారులు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. 48 మంది గాయపడగా.. 40 మందిని డిశ్చార్జి చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 8 మంది చికిత్స పొందుతున్నారు. తిరుపతిలోని 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీకి అధికారులు ఏర్పాట్లు చేయగా.. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తామని తెలపగా.. బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల వద్ద తాకిడి తక్కువగా ఉంటుందని భావించిన భక్తులు బుధవారం ఉదయం పదింటికే అక్కడికి చేరుకున్నారు. రాత్రికి పరిసర ప్రాంతాలన్నీ రద్దీగా మారాయి. దీంతో పోలీసులు పక్కనే ఉన్న పద్మావతి పార్కులోకి భక్తులను వదిలి.. రాత్రి 8:20 గంటలకు క్యూలైన్‌లోకి అనుమతించారు. ఈ క్రమంలో తోపులాట జరగ్గా.. కొంతసేపు భక్తులను నిలిపేసి సహాయ చర్యలు చేపట్టారు. దీంతో ప్రాణనష్టం తగ్గింది. గాయపడ్డ భక్తులను అంబులెన్సులో పోలీసులు రుయా, స్మిమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఈ కేంద్రం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడంపైనా విమర్శలు వస్తున్నాయి. భక్తులను పార్కులో ఉంచి ఒకేసారి అనుమతించడంతో ప్రాణనష్టం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీటీడీ అధికారులు ఏర్పాట్లలో విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్న 2 గంటలు – భక్తులతో నిండిన పార్కు అదుపు చేసేందుకు పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. సాయంత్రం 7 గంటలకు – పార్కు పూర్తిగా నిండిపోవడంతో ఎవరూ ఎటూ కదల్లేని పరిస్థితి నెలకొంది. రాత్రి 8:20 – పార్కు నుంచి టికెట్ల జారీ కౌంటర్లోకి అనుమతించడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది.





ఒక్కసారిగా తోసుకుని రావడంతో ప్రాణ నష్టం జరిగింది. రాత్రి 8:40 – సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్సులు.. తిరుపతి స్విమ్స్, రుయా ఆస్పత్రులకు క్షతగాత్రులను తరలించారు. ఎస్పీ సుబ్బారాయుడు సిబ్బందితో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తిరుపతి తొక్కిసలాట ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. బుధవారం రాత్రి ఎటుచూసినా బాధితుల ఆర్తనాదాలు, బాధితులకు పోలీసులు, స్థానిక భక్తులు సీపీఆర్ చేసిన దృశ్యాలే కనిపించాయి. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందగా.. 48 మందికి గాయాలయ్యాయి. అయితే, ఘటనకు పోలీసుల, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కూడా కారణమని.. సరైన ఏర్పాట్లు చేయలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. తిరుపతిలోని 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తామని తెలపగా.. బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. బుధవారం సాయంత్రానికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. జీవకోన, బైరాగిపట్టెడ, శ్రీనివాసం, అలిపిరి ప్రాంతాల్లో తొక్కిసలాట జరిగింది. తొలుత జీవకోన వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వల్ప తోపులాట జరగ్గా.. రాత్రి 7 గంటల సమయంలో భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించబోయారు. పోలీసులు అడ్డుకునేందుకు యత్నించినా ఒకరినొకరు తోసుకుంటూ లోపలికి వెళ్లే క్రమంలో తోపులాట జరిగింది. ఎస్పీ సుబ్బారాయుడు అక్కడికి వెళ్లి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ఇక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చిందని భావిస్తుండగానే.. ఎక్కువ మంది భక్తులుండడంతో అధికారులు వారిని పక్కనే ఉన్న శ్రీ పద్మావతి పార్కులోకి అనుమతించారు. బుధవారం రాత్రి 8:15 గంటల సమయంలో పార్కులో ఉన్న ఓ వ్యక్తి అస్వస్థతకు గురి కావడంతో ఆయనకు వైద్యం అందించేందుకు అధికారులు గేట్లు తెరవబోయారు. అయితే, క్యూలైన్లలోకి వదిలేందుకే గేట్లు తెరుస్తున్నారని భావించిన కొందరు ఒక్కసారిగా దాన్ని బలంగా తోసుకుని ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో చాలామంది భక్తులు కింద పడిపోయారు. ఈ క్రమంలో ఊపిరాడక పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు క్షతగాత్రులను అంబులెన్సులో రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రికి వెళ్లే సమయానికే నలుగురు మృతి చెందినట్లు వైద్యాధికారులు తెలిపారు. బైరాగిపట్టెడ వద్ద జరిగిన ఘటనలోనే ఆరుగురు చనిపోయారు. అటు, సమాచారం అందుకున్న వెంటనే టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, ఎస్పీ సుబ్బారాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. గతంలో బారికేడ్లను ఏర్పాటు చేసి అక్కడ పరిస్థితిని అనుసరించి భక్తులను క్యూలైన్లలోకి అనుమతించేవారు. ఎన్నడూ లేని విధంగా బైరాగిపట్టెడ టోకెన్ల కేంద్రం వద్ద ఉన్న పార్కులోకి భక్తులను అనుమతించారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అక్కడే కూర్చుని ఉండడంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. పార్కులో ఎక్కువ మంది ఉండడం.. వారంతా ఒక్కసారిగా వెలుపలికి వచ్చేందుకు గేటును తోయడంతో కిందపడిపోయారు. ఇదే తొక్కిసలాటకు దారి తీసిందని సమాచారం.

# తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం

- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం

**తిరుపతి,జనవరి 9( వెలుతురు):** తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా



ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు.

హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

## టిటిడి నిర్లక్ష్యమే కొంప ముంచింది

- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి
- మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ డిమాండ్

**తిరుపతి,జనవరి 9( వెలుతురు):** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో టీటీడీ విజిలెన్స్, పోలీసుల వైఫల్యమే కారణమని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు . తిరుమలలో వైకుంట ద్వార దర్శనం సందర్భంగా తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోగా 48 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఆయన గురువారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వేలాది మంది భక్తులు టోకెన్ల కోసం కేంద్రాలకు రాగా కొద్ది మంది మాత్రమే అక్కడ పోలీసులు ఉండడంతో భక్తులను నియంత్రించలేకపోయారని ఆరోపించారు. వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లపై నెలరోజులుగా రోజుకో సమీక్షను నిర్వహించి చివరకు చేతులెత్తేయడంతో ఘటన జరిగిందని విమర్శించారు. పనిచేసేవారు తక్కువై, పర్యవేక్షించే వారు ఎక్కువయ్యారని పేర్కొన్నారు. చంద్రబాబుకు ఆర్భాటం ఎక్కువ, ఆచరణ తక్కువ ఉంటుందని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ సమర్థవంతంగా పనిచేసిందని గుర్తు చేశారు. భక్తులకు మేలైన నిర్ణయాలే తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీని రాజకీయ క్రీడా మైదానంగా మార్చివేశారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ తప్పిదమేనని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి, క్షతగాత్రులకు రూ. 20 లక్షల పరిహారాని చెల్లించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని రక్షిస్తామన్న పవన్‌కల్యాణ్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

## కార్పొరేటర్ పత్తి కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి జనవరి 9 వెలుతురు:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కాప్రా డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పత్తి కుమార్ జన్మదిన సందర్భంగా గురువారం కూకట్ పల్లి అసెంబ్లీ నియోజక వర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ ఏ. బ్లాక్ అధ్యక్షులు బందీగా బాల నరసింహ, ఉపాధ్యక్షులు జల్లా శివ, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్టాకోరు కృష్ణ, బాలనగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మాధరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుఫ్, చంద్రశేఖర్ (చింటూ) తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పత్తి కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్డు ను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...




**కూకట్ పల్లి జనవరి 9 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్ళపూడి ప్రధాన రహదారిలోని గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడంతో నేటి నుండి సీసీ రోడ్డును వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, రఘు, నరసింహులు, ఎ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్



**కూకట్ పల్లి జనవరి 9 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ ను డివిజన్ బిజెపి క్రియాశీల సభ్యుల ద్వారా అభిప్రాయ సేకరణ చేసి మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా నియమించి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తరి రమేష్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రవీందర్ రావు, మాధవరం కాంతారావు, డాక్టర్ కొరడాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సెక్రెటరీ స్రవంతి, విజిత్, దుర్గ ప్రసాద్, కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్ , నరసింహ చారి, కమలాకర్ రెడ్డి లకు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజు, రఘు, తిరునగరి శ్రీనివాస్ మద్దతునిచ్చిన క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే శక్తి కేంద్రం ఇంచార్జ్ గా ఉండి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ అధ్యక్షునిగా అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.

## కమర్షియల్ టాక్స్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 9:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం నాడు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ లోని కమర్షియల్ టాక్స్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసుల సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నామని తెలపడంతో కార్పొరేటర్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి ప్రతిష్టమైన ప్రణాళికతో కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,గిరిధర్ ,గణేష్ రెడ్డి ,కృష్ణారెడ్డి ,మోహన్ రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

## ఎసిబి కేసులతో మాజీమంత్రి కెటిఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తుంది..

- **ప్రజల పక్షాన గొంతెత్తితే అక్రమ కేసులా?**
- **అక్రమ కేసులకు భయపడం**

**- మాధవరం రంగారావు...**

**కూకట్ పల్లి జనవరి 9 వెలుతురు:**
ఎసిబి కేసులతో మాజీమంత్రి కెటిఆర్పై రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మండిపడ్డారు. గురువారం కేటీఆర్ నంది నగర్ నివాసం నుండి ఏసీబీ ఆఫీస్ కి బయలుదేరే ముందు కేటీఆర్ మాట్లాడిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ప్రజల పక్షాన గొంతెత్తే వారిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ధ్వజమెత్తారు.
ఉద్యమంలో ముందుండి కొట్లాడిన కేటీఆర్ స్వరాష్ట్రంలో నిబద్ధతతో పని చేసి తెలంగాణ కీర్తి పతాకను విశ్వవీధుల్లో రెపరెపలాడించాడని పేర్కొన్నారు.
నేడు కేటీఆర్ ప్రతిపక్షంలోనూ ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాడుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నలను ఎదుర్కోలేక కక్ష సాధింపే ఎజెండాగా కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. అయినా బిఆర్ఎస్ సైనికులు కేసుకు భయపడే లేదని నిలబడి కలబడతూ కేటీఆర్ కి మద్దతుగా ఉంటామని అన్నారు.



## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక తనిఖీలు : ఆర్టీఓ అధికారులు

### పెద్ద అంబర్ పేట్ ఓ ఆర్ ఆర్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ కు వెళ్లే ట్రావెల్ బస్సులను తనిఖీలు చేసిన అధికారులు



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, జనవరి 9**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేకం గా సంక్రాంతి పండుగ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించింది. ఇందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంకు వెళ్లే ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా 15 పైగా వాహనాలను సీజ్ చేశారు, ప్రవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని అదికారులు గుర్తించి ఆర్టీఓ అధికారులు ప్రవేట్ ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసినట్లుగా అధికారులు చెబుతున్నారు, అయితే సంక్రాంతి పండుగ సమయంలో బస్సులు నడపడం తో పాటుగా అధిక చార్జీలు



వసూలు చేయడం పైగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ బస్సులను నడిపి ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేయడం పైగా ఒక బస్సు సర్వీసు తో పలు బస్సులను నడపడం ప్రభుత్వ ఆదాయం కు నష్టం కలిగించేలా చేయడం జరుగుతుందని అలాంటి ట్రావెల్స్ బస్సులపై చర్యలు తీసుకుంటామని ఆర్టీఓ అధికారులు హెచ్చరించారు, అలాగే ఆర్టీసీ బస్సులను ప్రయాణికులు ఆశ్రయించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు, ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని తమకు సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు, సంక్రాంతి పండుగ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు,

## అత్తాపూర్ అనంత పద్మనాభ స్వామి ఆలయ భూమికి హై కోర్టు అండ

- **అత్తాపూర్ అనంత పద్మనాభ స్వామి ఆలయ 4,26 ఎకరాల భూమిని కబ్జా నుంచి విముక్తి**
- **స్థానిక ప్రజల ఫిర్యాదు ఆధారంగా హై కోర్టు తీర్పు- కబ్జా నుంచి తొలగించిన షెడ్లు**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 9:**
రాజేంద్ర నగర్ నియోజక వర్గంలోని అత్తాపూర్ అనంత పద్మనాభ స్వామి ఆలయం కు సంబంధించిన 4 ఎకరాల 26 గుంటల భూమిని కబ్జా భారీ నుంచి రికవరీ చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో ఆలయ అధికారులతో పాటు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు, ఆలయ భూములు కబ్జా అయినట్లుగా తెలిసి స్థానిక ప్రజలు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కోర్టు స్పందించి విచారణ జరిపి ఆలయ భూములను కబ్జా చేసిన వారి నుంచి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది, దీంతో ఆలయ అధికారులు ఆలయ భూములల్లో ఉన్న అక్రమ షెడ్లను తొలగించారు, అలాగే ఆలయ భూములకు సంబంధించిన సెంట్ భూమిని కూడా



కబ్జా కు గురి కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు,దేవాదాయ శాఖకు సంబంధించిన భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలను తీసుకుంటామని ఆలయ అధికారులు హెచ్చరించారు.



అనంత పద్మనాభ స్వామి ఆలయం కు సంబంధించిన 4,26 ఎకరాల భూమిని హై కోర్టు ఆదేశాలతో స్వాధీనం చేసుకొని ఆలయ అభివృద్ధి పనులకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

## చేవెళ్ల మండల శాఖ పి. ఆర్. టి. యు. 2025 నూతన క్యాలెండరు ఆవిష్కరణ




**చేవెళ్ళ వెలుతురు జనవరి 9**
పి ఆర్ టి యు 2025 వాల్ క్యాలెండరు, టేబుల్ క్యాలెండరు మరియు డైరీ ని ఆవిష్కరించిన పి ఆర్ టి యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణా రెడ్డి, చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్ పురం దాస్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చేవెళ్ల కిషన్. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేలా మరియు పిఆర్సిని వెంటనే ప్రకటించేలా ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్ ను ఇచ్చేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాల్సిందిగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల స్థానిక ప్రజా ప్రతినిధులు అయిన దేవర వెంకట రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ , బందారి ఆగి రెడ్డి, రమేష్ గౌడ్ కేసారం మాజీ సర్పంచ్ , టేకులపల్లి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ చేవెళ్ల , మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు దయానంద్, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మండల గౌరవ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జయ కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్, చేవెళ్ల మండల అసోసియేట్ అధ్యక్షులు థామస్ జాన్సన్, మండల కార్యదర్శి శివకుమార్, మండల మహిళా కార్యదర్శి అనిత, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, బుచ్చి బాబు వెంకటేశం, రామచంద్రయ్య, బాలాజీ సురేందర్, రాఘవేందర్ మరియు పి ఆర్ టి యు టి ఎస్ మండల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం

**నల్లగొండ, జనవరి 9 ( వెలుతురు):**
నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహా ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహారణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

## గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి, వెలుతురు న్యూస్ జనవరి 9:**
రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, గిరిజన గురుకుల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గంగారం నాయక్ లు గురువారం కలెక్టర్ ను కలిసి గోడపత్రిక ఆవిష్కరించాలని కోరగా, కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గిరిజన గురుకుల సంస్థ ఆర్ సి ఓ గంగారం నాయక్ మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి కొరకు నూతన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 6 నుండి 9వ తరగతి వరకు మిగిలిన కాళీ సీట్లకు సైతం దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.



# పోటాపోటీగా కొనసాగుతున్న ఖిజర్ యప్పై గోల్డ్ కప్-3 క్రికెట్ పోటీలు

- క్వార్టర్ ఫైనల్ కు చేరిన జుబెర్ ఖురేషి సీసీ, మస్థతి సీసీ (HYD) జట్లు...
- ముఖ్య అతిధులుగా హాజరైన ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త అల్లాడి సాయిరాం గుప్త...
- ఎస్వి కన్స్ ట్రాక్షన్స్ అధినేత తట్టు విశ్వనాథ్ యాదవ్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో గురువారం నాడు ఖిజర్ యప్పై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా రెండు మ్యాచులు జరిగాయి. ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త అల్లాడి సాయిరాం గుప్త, ఎస్వి కన్స్ ట్రాక్షన్స్ అధినేత తట్టు విశ్వనాథ్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లాడి సాయిరాం, తట్టు



విశ్వనాథ్ యాదవ్ మాట్లాడుతూ ఇంతచక్కటి టోర్నిని కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి, ఇందులో అన్ని పార్టీల వారిని భాగస్వామ్యం కల్పించి స్థానిక యువతను దేశం నలుమూలల నుంచి క్రీడాకారులను రప్పించి వారి యొక్క అనుభవాన్ని ఇక్కడ వేదిక ద్వారా పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యప్పై చొరవ చూపడం అభినందనీయమని అన్నారు. ప్రథమ పోటీలో జుబేర్ అల్ ఖురేష్ ముజిబ్ సీసీ మరియు బంజారా సీసీ జహీరాబాద్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో టాస్ గెలిచి ముజిబ్ సీసీ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో బంజారా సీసీ నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 130 పరుగులు చేయగా 131 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జుబేర్ సీసీ 17.5 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసి విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. రెండవ పోటీలో స్రోహి హాస్పిటల్ సీసీ మరియు మస్కతి సీసీ జట్ల మధ్య జరిగిన పోరులో స్రోహి హాస్పిటల్ సీసీ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో మస్కతి సీసీ జట్టు మొదట బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేయడంతో 269 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్రోహి సీసీ 20 ఓవర్లలో 228 పరుగులు మాత్రమే చేసి 40 పరుగులతో ఓటమి పాలైంది. దింతో మస?తి సీసీ విజయ సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధులు తట్టు విశ్వనాథ్ యాదవ్, అల్లాడి సాయిరాం చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, జ్యోతి పండల్, అదం యప్పై, అబుద్ యప్పై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, తులసీదాస్ గుప్త, మొయిజుద్దీన్ లష్కరి, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ, రాకేష్ పబ్బతి, అప్సర్ దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం యువతి వివాహానికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేత...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రాచన్నపేట్ లోగల సుభాష్ గంజ్ లో వట్టం అనసూయ ప్రభాకర్ గుప్త అనే వ్యాపారస్తుడు గత కొన్ని సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. వీరి వద్ద గత కొన్ని సంవత్సరాలుగా హమాలీ కాలనీలో నివాసముండే బషీర్ అనే వ్యక్తి గుమస్తాగా పనిచేస్తూ యజమానికి వారి కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా నమ్మకంతో ఉండేవాడు. ప్రభాకర్ కుమారుడు విద్యాభ్యాసం అనంతరం వేరే దేశంలో ఉద్యోగం చేసుకుంటూ స్థిరపడ్డారు. తన తండ్రికి తన కుటుంబానికి కొన్ని సంవత్సరాలుగా నమ్మకంతో సేవ చేస్తున్న బషీర్ కుమార్తె హర్ష బేగం వివాహం ఉన్నదని , బషీర్ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న ప్రభాకర్ కుమారుడు సుధీర్ ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు గురువారం రోజు బషీర్ కుటుంబ సభ్యులకు 6 లక్షల రూపాయల చెక్కును మైత్రి మహిళా డెవలప్మెంట్ సొసైటీ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ సతీమణి అనసూయ, నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామారవి కిరణ్, మైత్రి మహిళా డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు అన్నపూర్ణ ఉన్నారు. ఈ సందర్భంగా నామరవి కిరణ్ మాట్లాడుతూ... సమాజంలో ధనవంతులు ఆపదలో ఉన్న వారికి సహాయపడుతూ ఉండాలని, మనం ఇలాంటి చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి ఉంటాయని అన్నారు. బషీర్ భార్య పుట్లి బి, కుమార్తె యజమాని కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు..




# రంగంపేట పాఠశాలను సందర్శించిన ఎస్ ఈ ఆర్ టి బృందం

**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 9:**
మండల పరిధిలోని రంగంపేట లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ బృందం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ రెడ్డి తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మూడు, ఐదవ తరగతులలో తెలుగు ఆంగ్ల బోధనను పరిశీలించి, ఎఫ్ ఎల్ ఎన్ సోపానాలు, అలైన్మెంట్, వర్క్ బుక్ కృత్యాల ప్రదర్శనను పరిశీలించారు. తరగతుల వారీగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఎఫ్ ఎల్ ఎన్ మూల్యాంకన ప్రశ్నాపత్రాలను, ప్రగతి నివేదికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు హిమబిందు, విశ్వరూప, గణేష్, పద్మజ, సిఆర్పి రాములు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి నూతన మండల అధ్యక్షుడుగా హరీష్




**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 9:**
కొల్చారం మండల బిజెపి నూతన అధ్యక్షులుగా పంతుల హరీష్ ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో బిజెపి జిల్లా పోలింగ్ అధికారి మీసాల చంద్రయ్య సమక్షంలో మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి శ్రేణులు చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 9:**



ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని సంక్షేమ గురుకులాలలో నాలుగు ఐదవ తరగతులకు నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అలాగే 6 నుండి 9 తరగతులకు ఖాళీగా ఉన్న సీట్లకు సైతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్య కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే, బీసీ సంక్షేమ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతుందన్నారు. వంద రూపాయల రుసుముతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులకు ఫిబ్రవరి 1 చివరి గడువు కాగా, ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

# జహీరాబాద్ మండల బీజేపీ అధ్యక్షులుగా రెండవ సారీ ఏకగ్రీవంగా ఎన్నికైన జి. దుర్గయ్య....

**జహీరాబాద్ వెలుతురు జనవరి 09:**



భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ గ్రామీణ మండల అధ్యక్షుడిగా మర్వల్లి గొల్ల దుర్గయ్య ను రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంగారెడ్డి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి & బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్ మరియు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మర్వల్లి గొల్ల దుర్గయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా రెండవ సారీ ఎన్నుకున్న నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడిగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా బి.దిలిప్ (హ్యూమన్ రైట్స్) జన్మదిన వేడుకలు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో గురువారం రోజున బి.దిలీప్ (హ్యూమన్ రైట్స్) జన్మదినం సందర్భంగా మాజీ టిఎస్ఎస్ సిసిడిసి చైర్మన్ వై. నరోత్తం సమక్షంలో జన్మదిన కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వై. నరోత్తం వారికీ పూల మాల శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, నాయకులు విఠల్ రెడ్డి, షాహిద్ పటేల్, కిషన్,విఠల్, జగన్, అశోక్, భవాని రాజ్, రాజ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్ మండల బీజేపీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తలారి వైద్యనాథ్

**జహీరాబాద్ వెలుతురు జనవరి 09:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల భారతీయ జనతా పార్టీఅధ్యక్షుడిగా తలారి వైద్యనాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంగారెడ్డి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి & బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన తలారి వైద్యనాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా ఎకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడిగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# కొల్చారం ప్రభుత్వ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి





**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 9:**
మండల కేంద్రమైన కొల్చారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి ఎం. కిషన్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి తో కలిసి గురువారం సందర్శించారు. మార్చి 1వ తారీకు నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణత పొందాలన్నారు. సబ్జెక్టుల వారిగా సిలబస్ పూర్తి, ప్రాక్టికల్ పరీక్షల సిలబస్ పూర్తి తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.

# బిజెపి తూప్రాన్ పట్టణ అధ్యక్షులుగా భూమన్నగారి జానకిరామ్ గౌడ్



**తూప్రాన్, వెలుతురు జనవరి, 09:**
తూప్రాన్ పట్టణానికి చెందిన భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ను రెండోసారి భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజక వర్గం తూప్రాన్ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ ఆపార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సారంగుల అమర్ నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి సంఘటన పర్వం పార్టీ అంతర్గత ఎన్నికలలో భాగంగా తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు గా బి.జానకిరామ్ ను నియమించారు. కాగా ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో రెండో సారి పార్టీ భాధ్యతలు అప్పగించినందుకు తగిన విధంగా న్యాయం చేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. తనకు పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎం.పి రఘునందన్ రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# టిఎస్ యూటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ..




**వెలుతురు, చారకొండ (9, జనవరి)**
చారకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చారకొండలో , జిహెచ్ఎం భగవాన్ రెడ్డిచే గురువా రం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు యన్ మహిపాల్ నాయక్ అధ్యక్షతన జరి గిన సమావేశంలో యూటీఎఫ్ రా ష్ట్ర నాయకులు, ఎఫ్ డబ్ల్యూఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఏ. చిన్నయ్య మా ట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఈవో, యంఈఓ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగంలో పర్యవేక్షణ విధానాన్ని పెంపొందిం చాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా సి పిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చే యాలని, ఈకుబేరులో సంవత్స రాల తరబడి పెండింగ్ లో ఉన్న బి ల్లును తక్ష ణమే భాదితుల ఖాతా ల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిన నా లుగు డీఏలను ఇవ్వాలని, పిఆర్.సి నివే దికను తెప్పించుకొని వెంటనే అమ లు చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డ బ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె. లింగ మయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి పి.నారాయణ మండల గౌరవ అధ్యక్షులు పి అంజయ్య, యాదగిరి, ప్రధాన కార్యదర్శి యం రాంబిక్శ్మయ్య, ఉపాధ్యాక్షులు వై. రామకృష్ణ, మాధవి, కృష్ణయ్య, ర వీందర్ నాయకులు వెంకటేశ్వర్లు, మల్లీఖర్జున్ ,రాజేందర్ రెడ్డి, ఉమా రాణి, గీత, లలిత తుల్స్య, జగదీ ష్, రాజు , శ్రీకాంత్ తదితరులు పా ల్గొన్నారు.

# పంచాక్షరి ఫౌండేషన్ వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 09:**
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో లింగవారి గూడెం గ్రామంలో పంచాక్షరి ఫౌండేషన్ సహకారంతో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా కోఆర్డినేషన్ తో కండరాల క్షిణిత తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు దాతల చేతుల మీదుగా దుప్పట్లు ను పంపినే చేశారు. అనంతరం అన్నదానము,పండ్ల పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ మాట్లాడుతూ బాధితుల సమస్యలు ఫౌండేషన్ ప్రతినిధులకు వివరించారు. ఈరోజు మనకి దుప్పట్లు తెచ్చారని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దాత కారింగు పల్లవి మాట్లాడుతూ 50 మందితో మరొక్క మంచి కార్యక్రమం చేద్దాం అన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలాగా ప్రయత్నిస్తానని మాట్లాడారు ముందు ముందు మరికొన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాక్షరి ఫౌండేషన్ ప్రతినిధులు యం.మంజుల,సంగెపు విజయలక్ష్మి, బోడ సునీత, చాడ రమ్య, తస్లిమ్,కారింగు వీరేందర్, జంపాల స్వామి, లింగస్వామి, తండా మహేష్ వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# గో మాతాను జాతీయ జంతువుగా ప్రకటించాలి



● **కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మహా పాదయాత్ర**

**చౌటుప్పల్ మండలం వెలుతురు జనవరి 09:**
గో రక్షణకై కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు శ్రీ బాలకృష్ణ గురు స్వామి మహా పాదయాత్ర చేస్తున్నారు.వారు మాట్లాడుతూ గో మాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి. గోవు అనేది సకల దేవతలకు నిలయం,కనివించే దైవంలా ప్రతి హిందువు భావిస్తున్నాడు. గోవు ప్రత్యక్షంగా,పరోక్షంగా అనేక రకాల మానవ జాతికి,ప్రకృతికి మేలు చేస్తుంది అన్నారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం హైవే నుండి వెళుతున్న సందర్భంగా అంకిరెడ్డి గూడెం గ్రామస్తులు శ్రీ బాలకృష్ణ గురుస్వామి ని కలిసి శాలువా తో సత్కరించి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమం లో బత్తుల జంగయ్య గౌడ్,బొమ్మని యాదయ్య గౌడ్ , పర్నె శ్రీను రెడ్డి , సుర్వి వెంకటేష్ గౌడ్, బొమ్మని సాయిరాం గౌడ్ , పర్నె శ్రీధర్ రెడ్డి, ముద్దం లింగస్వామి గౌడ్, నార్సింగ్ మల్లేష్, ఉడుగు వెంకటేష్ గౌడ్ ,ఉడుగు యాదయ్య గౌడ్ ,రాజాపేట అశోక్, ఉబ్బు బుచ్చయ్య ,యాట కారుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండల బీజేపీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సుర్వి రాజుగౌడ్

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 09:**
భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మండల అధ్యక్షుల ఎన్నికల్లో క్రియాశీల సభ్యులు, బూత్ అధ్యక్షులందరి అభిప్రాయాలు స్వీకరించిన బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు.సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షునిగా అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యునిగా చిమిర్యాల గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయనీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా సుర్వి రాజుగౌడ్ గారు మాట్లాడుతూ తన ఎన్నికకు సంహరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు





దోనూరు వీరారెడ్డి ,నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,%ాదీజ% మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులకు మండల అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా జరిగినటువంటి అభిప్రాయ సేకరణలో తనకు మద్దతుగా నిలిచి అఖండ మెజారిటీనిచ్చిన పార్టీ క్రియాశీల సభ్యులకు,బూత్ అధ్యక్షులకు కార్యకర్తలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సంస్థాన్ నారాయణపురం మండలం లోని 31 గ్రామాలలోని కార్యకర్తలందరిని కలుపుకొని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# ఫాతిమా షేక్ జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్

**చౌటుప్పల్ మండల వెలుతురు జనవరి 09:**
ఆధునిక భారతదేశ మొట్టమొదటి మహిళా విద్యావేత్త ఫాతిమా షేక్ జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాల్లో అధికారికంగా నిర్వహించడం సందర్భంగా చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆరిఫ్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ముస్లిం మైనార్టీ మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫాతిమా షేక్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల పాఠశాలలో ,కళాశాలలో జనవరి 09 న అధికరింకగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.మహిళల విద్యా వికాసానికి,అభ్యున్నతికి సామాజిక అవరోధాలను అధిగమించి సావిత్రి బాయి పూలే తో పాటు విద్య సంస్థలు నడిపిన తొలి ముస్లిం మహిళా ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.



# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా బండ మధుకర్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 9**
నాపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండల అధ్యక్షుడిగా బండ మధుకర్ రెడ్డి. నియమించినటు వంటి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి. ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య . జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న కి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను రాబోయే రోజుల్లో మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతని సక్రమంగా నెరవేరుస్తానని చెప్పడం జరిగింది.

# జాయింట్ కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ నేతలు



**నల్లగొండ వెలుతురు జనవరి 09:**
నల్లగొండ జాయింట్ కలెక్టర్ జూలు శ్రీనివాస్ గారిని నల్లగొండ ముదిరాజ్ ఐక్యవేదిక నాయకులు మర్యాదపూరకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. "హ్యాపీ 2025 ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కేశబోయిన శంకర్ ముదిరాజ్, మెపా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కట్ల సైదులు ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నల్లగొండ అస్లెంబీ నియోజకవర్గ అధ్యక్షుడు చాగంటి రాములు, తెలంగాణ ముదిరాజ్ మత్స్యసహకార సంఘం జిల్లా నాయకులు తలారి యాదగిరి, సింగారం మల్లయ్య, కట్ట రాంబాబుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం

**కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 9 ( వెలుతురు):**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందానీ ఎక్స్ రోడ్ వద్ద గల ఆర్ బి ఇండస్ట్రియల్ జిన్నింగ్ మిల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి లోడుతో వచ్చిన వాహననికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులో ఉన్న పత్తి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సౌత్ జోన్ యూనివర్సిటీ చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు...




**కరీంనగర్ వెలుతురు జనవరి 09:**
చెన్నైలో శుక్రవారం నుండి జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇందులో శాతవాహన యూనివర్సిటీ నుండి బాలికల విభాగంలో రెండవ స్థానంలో శ్రీనిజ నాలుగవ స్థానంలో స్వాతి , బాలుర విభాగంలో రెండవ స్థానంలో నితిన్ ఐదవ స్థానంలో ఆర్ అరుణ్ జేఎన్టీయూ నుండి వరుణ్ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య ,అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ తెలిపారు. క్రీడాకారుల ఎంపిక పట్ల కోచ్ లు సృజన్ అనూష్ అభిరామ్ రేవిక్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు బీజేపీ రాష్ట్ర నాయకులు నగేష్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 09:**
గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో ఆయన బిజెపి నేతలతో కలిసి పాల్గొని కంది శ్రీనివాస్ రెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండించారు. పిచ్చి పిచ్చి రీల్స్ చేస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి మాటలు చేష్టలను చూసి నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీసీ సామాజిక వర్గ నేతను కంది శ్రీనివాస్ రెడ్డి ఆడు వీడు అనడాన్ని ఎంతవరకు సమంజసం అన్నారు. పాయల్ శంకర్ భూకబ్జాలు చేస్తే మీ ప్రభుత్వంతో విచారణ జరిపించుకోవాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను అభినందించిన విషయం గుర్తు చేసుకోవాలన్నారు. కంది శ్రీనివాస్ రెడ్డి కేవలం డబ్బు మదంతో మాట్లాడుతున్నారని, మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిమాణాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రఘుపతి. విజయ్ .మయూర్ చంద్ర .కృష్ణ యాదవ్ సోమ రవి. మహేష్. రాజు. దత్త మురిధర్ ట్రాక్. భరత్ .. రాజేష్.రాకేష్ తదితరులున్నారు..



## ఆదిలాబాద్ గౌరవ ఎమ్మెల్యే పాయల శంకర్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడి చేసిన బీజేవైఎం నాయకులు

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 09:**

## నాయుడు టిఫిన్ సెంటర్ ని ప్రారంభించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 09:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని వై జంక్షన్ లో కొత్తగా పెట్టిన నాయుడు టిఫిన్ సెంటర్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్, బిందియా, సుజాత ఆదర్శ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో వివక్షకు గురైన ప్రజల కోసం పాటుపడిన మహిళ ఫాతిమా షేక్

### - జాజుల లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 09:**
దేశంలో మహిళా విద్య కోసం కృషి చేసిన మొదటి తరానికి చెందిన వారిలో ఫాతిమా షేక్ ఒకరని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆమె 194వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతు సోదరుని సహాయంతో ఫాతిమా విద్యను అభ్యసించి అణగారిన వర్గాల విద్య కోసం విశేష కృషి చేశారన్నారు.జాజుల మాట్లాడుతు వివక్షతకు, అన్యాయానికి అణిచివేతకు గురైన అన్ని వర్గాల కోసం పాటుపడ్డారని అన్నారు.మతచాందసవాధులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆమె పాఠాలు చెప్పేందుకు బయలుదేరే మార్గ మధ్యంలో ఆమెపై పేడ నీళ్లు కుమ్మరించి,దుమ్ము,రాళ్ళు విసిరినా ఆమె అధైర్య పడకుండా ఒక లక్ష్యం కోసం పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు,దోనేటి శేఖర్,సతీష్,కట్టా అరుణ, సత్యనారాయణ రెడ్డి,సంధ్యరాణి, మాధవి ,జ్యోత్స్న ,జడ శ్రీనివాస్ శ్రీదేవి స్రవంతి కీర్తి సంజన అనిత గాయత్రి విజ్ఞత రేణుక వెన్నెల అఖిల నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల, ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7వ తేదీన లక్షలాదిగా తరలిరండి



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 09:**
బుధవారం ఉప్పరిగూడ గ్రామంలో సాయంత్రం 8-30లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో నరుకుడి మహేందర్ అధ్యక్షతన సభ జరిగింది, ఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్ గారు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ గార్లు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 15 సంవత్సరాలకే ఈ దేశంలో జస్టిస్ లోకూర్ కమిషన్ సుప్రీంకోర్టు చట్టం చేసిందని దాన్ని కూడా మాలలు అమలు కాకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత వచ్చిన ఉషా మేర కమిషన్ కూడా తప్పు పట్టి, సుప్రీంకోర్టులో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కేసును అన్యాయంగా కొట్టివేతకు గురి చేశారని గుర్తు చేశారు. కేవలం ఒకే ఒక్క మాల మాల ఉప కులం అభివృద్ధి చెందాలని, మిగతా 58 ఉపకులాలు అభివృద్ధికి దూరంగా ఉండాలని నేతికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్న వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే హైదరాబాద్ రాజ్యాన్ని చుట్టుముట్టాలని లక్ష డప్పులతో వెయ్యి గొంతుల జన సమీకరణ చేసి పోరాడితేనే వర్గీకరణ సాధ్యమవుతుందని తెలియజేశారు. వర్గీకరణ ద్వారా భవిష్యత్తులో మాదిగ మరియు ఉపకులల నిరుద్యోగులు, విద్యార్థులు, కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారి జీవితాలు బాగుపడతాయని, వారందరికీ సమ న్యాయం జరుగుతుందని చెప్పారు.ఐఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్గా నరాల చంద్రపాల్, వైస్ చైర్మన్ గా బోసుపల్లి మోహన్, నర్కుడి మహేందర్, కొంగర జంగయ్య నల్ల రాములు, కమిటీ సభ్యులుగా కొంగర నరసింహ, నరుకుడి నరసింహ, నరాల మల్లేష్, కొంగరి పెంటయ్య, డొప్ప కృష్ణ, నరాల రఘు, నల్లల నరసింహ, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## రాపిడాసెజ్ బాడ్మింటన్, ఫిట్నెస్ అకాడమీ సందర్శించి పికోలెబాల్ కోర్టు ను ప్రారంభించిన ఏ.వి .రంగనాథ్, ఐపీఎస్ హైడ్రా కమిషనర్

**రాజేంద్రనగర్ వెలుతురు జనవరి 09:**
గురువారం రోజున ఏ.వి .రంగనాథ్, ఐపీఎస్ హైడ్రా కమిషనర్ ఉప్పరపల్లి లో ఉన్న రాపిడాసెజ్ బాడ్మింటన్ &ఫిట్నెస్ అకాడమీ సందర్శించి పికోలెబాల్ కోర్టు ను ప్రారంభించారు. నగరంలో ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఈ క్రీడ గురించి నిర్వాహకులు ఆయనకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి బాబురావు, బొక్క బాల్ రెడ్డి బీజేపీ, మేనేజ్మెంట్ సభ్యులు విశ్వేశ్వరరావు, ప్రకాష్, శ్రీనాథ్, సరికొండ రాజు, ప్రసాద్ ఆక్సిఓమ్ మరియు ఇతర బ్యాడ్మింటన్ ప్లేయర్లు పాల్గొనడం జరిగినది. క్రీడలు అన్ని వర్గాల ప్రలకి ఆరోగ్యాన్ని మరియు స్ఫూర్తిని అందిస్తుందని ఆయన తెలిపారు. నిర్వాహకులను తమవంతు కృషిని కొనియాడారు.



# బిజెపి మనోహరాబాద్ మండల అధ్యక్షులుగా బక్క వేంకటేష్ గౌడ్



- తనకు మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎంపి రఘునందన్ రావు, సిద్దిపేట, మెదక్ జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు
- బక్క వేంకటేష్ గౌడ్

**మనోహరాబాద్ మండలం వెలుతురు జనవరి 09:**
జీడిపల్లి గ్రామానికి చెందిన బక్క వేంకటేష్ గౌడ్ ను భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజక వర్గం మనోహరా బాద్ మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఆపార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సారంగుల అమర్ నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి సంఘటన పర్వం పార్టీ అంతర్గత ఎన్నికలలో భాగంగా మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు గా బక్క వేంకటేష్ గౌడ్ ను నియమించారు. కాగా ఈ సందర్భంగా బక్క వేంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ భాధ్యతలు అప్పగించినందుకు తగిన విధంగా న్యాయం చేసే పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. తనకు మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎం.పి రఘునందన్ రావు గారికి, సిద్దిపేట, మెదక్ జిల్లా అధ్యక్షులకు కూడా ధన్యవాదములు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.



## జహీరాబాద్ -1 బీజేపీ పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన పూల సంతోష్...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులుగా పూల సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంగారెడ్డి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి %ం% బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్, సంగారెడ్డి జిల్లా బిజేపి అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పూల సంతోష్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో బాధ్యత అప్పగించినందుకు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని అన్నారు. అదే విధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తి రెడ్డి, జిల్లా నాయకులు గొల్ల భాస్కర్, శుభాష్ రెడ్డి లకు మరియు రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



(మొదటి పేజీ తరువాయి..)

## మొన్న లడ్డూ.. ఇప్పుడు తొక్కిసలాట

**విజయవాడ,జనవరి9( వెలుతురు):**

వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారని అంటూ తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష వినిపించిందన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలనా యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం, టీటీడీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలన్నారు. వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏపీసీసీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. మొన్న లడ్డు కల్తీ.. నేడు తొక్కిసలాట... కోట్లాది హిందువుల ఆరాధ్య దేవుడు, కలియుగ దైవం వెంకన్న క్షేత్రానికి మచ్చ తెచ్చి పెట్టాయన్నారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. కాగా.. వైకుంఠ ద్వార దర్శనం కోసం టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ల వద్ద గత అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. మరికొంతమంది గాయపడగా.. ప్రస్తుతం వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలను రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. అలాగే ఆస్పత్రులకు వెళ్లి క్షతగ్రాలను పరామర్శించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. అయితే ఇవేవీ సంఘటనను మరిపించలేవన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

## క్షతగాత్రులకు సిఎం చంద్రబాబు పరామర్శ

**తిరుపతి,జనవరి9( వెలుతురు):**

తిరుపతి తొక్కిసలాటలో తాము తీవ్రంగా గాయపడ్డామని.. ఈ నేపథ్యంలో తనకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలంటూ సీఎం చంద్రబాబును క్షతగాత్రులు కోరారు. వారి కోరికపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. తిరుపతిలో చోటు చేసుకొన్న తొక్కిసలాటలో గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రలను సీఎం చంద్రబాబు గురువారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తోపులాట ఎలా జరిగిందో.. భక్తులను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలంటూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే గతానికి.. ఇప్పటికి ఉన్న తేడా ఏమిటని ఈ సందర్భంగా భక్తులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఎలా చేస్తే బాగుండేదని కూడా ఆరా తీసారు. దీంతో ప్రస్తుత విధానం తప్పని, కొండపైన క్యూలన్లలో ఉంటేనే మేలని పలువురు సూచించారు. అదే విధంగా ఈ ఘటన గల కారణాలపై భక్తుల నుంచి ఆయన మరింత సమాచారాన్ని సేకరించారు. తిరుపతిలో తాము ఉన్న ప్రదేశంలో కనీసం లైట్లు కూడా లేవని ఈ సందర్భంగా సీఎం దృష్టికి భక్తులు తీసుకు వెళ్లారు. గేట్ తీయ్యడంతో ఒక్క సారిగా భక్తులు లోపలికి చొచ్చుకు రావడంతోనే తోపులాట జరిగిందంటూ సీఎంకు భక్తులు వివరించారు. శ్రీవారి దర్శనానికి ఎలాంటి సిస్టం పెడితే బాగుంటుంది అనే విషయాలను భక్తులను ఆయన అడిగి.. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అయితే.. తమకు స్వామి వారి దర్శనం కల్పించాలని ఈ సందర్భంగా పలువురు భక్తులు.. సీఎం చంద్రబాబుని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులందరికీ వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి.. భక్తులందరికి ఆమోద్య యోగ్యంగా వుండే విధానాన్ని ప్రవేశ పెడతామని భక్తులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. జనవరి 10వ తేదీన ముక్కోటి ఏక దశి. ఈ సందర్భంగా తిరుపతిలోని శ్రీవారి ఆలయంతోపాటు దేశంలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ క్రమంలో తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం తిరుపతిలో టోకెన్లు జారీ చేసేందుకు టీటీడీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ టోకెన్లు తీసుకొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుపతి చేరుకున్నారు. ఆ క్రమంలో బుధవారం తిరుపతిలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా.. 40 మందికిపైగా గాయపడ్డారు. దీంతో క్షతగాత్రులు తిరుపతిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని సీఎం చంద్రబాబు పరామర్శించారు.

### తిరుపతి ఘటనకు ఇవో, ఎఇవోలదే బాధ్యత

తిరుపతిలో తప్పు జరిగింది క్షమించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాన్యుల దర్శనాలపై దృష్టి పెట్టాలని టీటీడీకి సూచించారు. రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతకు ముందు తిరుపతిలోని బైరాగి పట్టెడ పద్మావతి పార్కులో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. భక్తులను ఒకే సారి ఎందుకు వదిలారంటూ వారిని ప్రశ్నించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబుతున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతంతో పాటు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటాం. క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరినీ క్షమించమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోంది. ఈ ఘటన జరగకుండా ఉండాల్సింది. క్రౌడ్ మేనేజ్‌మెంట్ సరిగా జరగలేదని భక్తులు చెబుతున్నారు. తితిదే సిబ్బంది, పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వీఐపీలపై కాదు.. సామాన్యులపైనా తితిదే దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల వద్దకు తితిదే సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలన్నారు. 'పోలీసుల్లో కొందరు కావాలని చేశారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ అనుమానాలన్నింటిపై విచారణ జరగాల్సి ఉంది. ఈవో, అదనపు ఈవో, పాలకమండలికి మధ్య గ్యాప్ ఉందనే వాదన ఉంది. ఇంతమంది పోలీసు అధికారులున్నా తప్పు ఎందుకు జరిగింది? పోలీసుశాఖ నిర్లక్ష్యంపై సీఎం, డీజీపీ దృష్టికి మళ్లీ తీసుకెళ్తా. తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం 8-9 గంటలు ఎదురు చూసే పరిస్థితి మారాలి. సాధ్యమైతే ఒకట్రెండు గంటల్లో దర్శనం జరిగేలా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.

# చరిత్రలో చూడని ఘోరం ఇది

- ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యలే
- తిరుపతి ఘటనలో చంద్రబాబు నిర్లక్ష్యం నిజం
- భజన పరుల కారణంగానే తిరుపతి ఘటన
- ఛైర్మన్, ఇవో తదితరులపై చర్యలు తీసుకోవాలి
- సనాతన సంరక్షకుడు ఏంచేస్తున్నారు
- పవన్ కళ్యాణ్ తదితరులపై రోజా విసుర్లు

**తిరుపతి,జనవరి 9( వెలుతురు):**



తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం చూశామని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. చంద్రబాబు అసమర్థత ఈ ఘటనతో స్పష్టమైందని విమర్శించారు.. ఘటనకు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు ఎవరు బాధ్యులో తేల్చాలని డిమాండ్ చేశారు. అసమర్థ టీటీడీ ఛైర్మన్, ఎస్పీ, కలెక్టర్ వలనే ఈ పరిస్థితి వచ్చిందని.. వీరు ఎవరికీ భక్తి లేదన్నారు. చంద్రబాబు భజనే వీరికి ముఖ్యమంటూ విరుచుకుపడ్డారు. పోలీసులను చంద్రబాబు సేవలో పెట్టారని.. వచ్చిన భక్తులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ఇది ప్రభుత్వం చేసిన హత్యలే అని.. అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హీరో అల్లు అర్జున్‌కు సంబంధం లేకుండా తొక్కిసలాట జరిగితే ఆయనపై కేసు పెట్టారని.. మరి తిరుపతి ఘటనలో చంద్రబాబు నుంచి బీఆర్ నాయుడు, ఎస్పీలపై కేసులు పెట్టాలన్నారు. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు. భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు.. ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యారు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్రబాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా.. అంటూ పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. హోం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావటం లేదు.. తొక్కిసలాటకు కారణమైన బాధ్యుతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలి.. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. చంద్రబాబు వైఫల్యం, అసమర్ధత వల్లే ఇంతమంది చనిపోయారు.' అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు. చంద్రబాబు అసమర్ధ పాలనకు నిదర్శనంగా తిరుపతి ఘటన ఉందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దారుణాలు జరుగుతున్నాయని అంటూ కామెంట్స్ చేశారు. సనాతన యోధుడిని అని చెప్పుకునే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఆరుగురిని చంపేసిందని.. ఎవరి నిర్లక్ష్యం వలన జరిగిందో తేల్చాలన్నారు. అందరిపై కేసులు పెట్టించుకుని విచారణ జరిపించుకోవాలని అన్నారు. చంద్రబాబు లెగ్ మహిమ వలన ఎప్పుడూ జనాల చావులు తప్పటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోదావరి పుష్కరాల సమయంలో 29 మంది చనిపోయారని.. విజయవాడలో వరదల వలన 60 మంది చనిపోయారని.. అదంతా చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే అంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా సరే ఈ పాలకులకు బాధ అనిపించటం లేదన్నారు. గేమ్ ఛేంజర్ సినిమా ఫంక్షన్ మీద ఉన్న పిచ్చి శ్రీవారి భక్తుల మీద ఎందుకు చూపటంలేదని ప్రశ్నించారు. టీటీడీని టీడీపీ ఆఫీసులాగ మార్చేశారని దుయ్యబట్టారు. వైకుంఠ ఏకాదశికి ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో టీటీడీ ఛైర్మన్‌కు తెలీదన్నారు. ఆయనకు భక్తి భావమే లేదని.. అలాంటి వారికి ఛైర్మన్ పదవి ఎలా ఇస్తారని అన్నారు. ఎవరిని బలి చేద్దామా? అని టీటీడీ, ప్రభుత్వం ఆలోచన చేస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎస్పీని రక్షించటానికి డీఎస్పీ మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సిన్సియర్‌గా స్పందించి విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు.

# క్షతగాత్రులకు మంత్రి సత్యకుమార్ పరామర్శ

- మొత్తం ఆరుగురే చనిపోయారని వెల్లడి
- ఘటనకు బాధ్యులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరిక

**తిరుపతి,జనవరి 9( వెలుతురు):**



ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరుపతి తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి తొక్కిసలాట ఘటన బాధాకరమన్నారు. మృతుల సంఖ్యపై స్పష్టత ఇచ్చారు. 'చిన్న చిన్న దెబ్బలు తగిలిన అందరూ కోలుకుంటున్నారు.. ఒక వ్యక్తి కి ఫ్రాక్చర్ గాయాలు ఉన్నాయి.. తొక్కిసలాట లో ఐదుగురు చనిపోయారు.. క్యూ లైన్ లో అస్వస్థత కు గురై ఒకరు చనిపోయారు.. మృతి చెందిన ఆరుగురు మినహా , తీవ్ర గాయాలు ఎవరికి లేవు.. స్విమ్స్ లో 29 మందికి ఇప్పటికీ చికిత్స అందిస్తున్నారు.. జరిగిన ఘటన వెనుక ఎవరి నిర్లక్ష్యం ఉన్నా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. క్షతగాత్రులు పద్మావతి వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్నారు. వారిని ఈవో శ్యామలరావు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. 41 మందికి గాయాలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. డీఎస్పీ గేట్లు తెరవడం వల్లే ఘటన జరిగినట్లు ప్రాథమికంగా తేలినట్లు చెప్పారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. 'ప్రాథమిక చికిత్స అనంతరం కొందరిని వైద్యులు డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి చికిత్స జరుగుతోంది.' అని వెల్లడించారు. ఇదిలా ఉండగా..మంత్రులు అనిత.. ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ రుయా ఆసుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకున్నారు. ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులను కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు వారికి వివరించారు. బాధితులను మంత్రులు పరామర్శించారు. కుటుంబీకులను కోల్పోయిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

- ఫార్ములా-ఈ కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు
- రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 9 ( వెలుతురు):**



ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయాత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రిమండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోను అని అన్నారు. కొంత మంది అర్థమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళ్లు, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాదృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు. ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్చపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

# చించించాల్సిన అవసరం లేదు..

**సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్,జనవరి 9 ( వెలుతురు):**



కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్దానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ముర్ము, మోదీల సంతాపం



**న్యూఢిల్లీ,జనవరి 9( వెలుతురు):**
బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

## తిరుపతి ఘటనపై సిఎం చంద్రబాబుకు నివేదిక



**అమరావతి,జనవరి 9( వెలుతురు):**
తిరుమలలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. డీఎస్పీ అత్యుత్సాహం వల్ల ఒక్కసారిగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగిందని.. ఘటనపై డీఎస్పీ సరిగా స్పందించలేదని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. 'ఎస్పీ వెంటనే సిబ్బందితో వచ్చి భక్తులకు సాయం చేశారు. అంబులెన్స్ వాహనాన్ని టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడు. 20 నిమిషాల పాటు డ్రైవర్ అందుబాటులోకి రాలేదు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారు' అని నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన జరిగిన తర్వాత డీఎస్పీ తీరుపై ఎస్పీ సుబ్బారాయుడుకు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతి చెందారు.ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు.. డీజీపీ, టీటీడీ ఈవో, తిరుపతి కలెక్టర్, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఘటనకు కారణాలు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు ఎందుకు చేయలేదని అధికారులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## తిరుపతి ఘటనపై పురంధేశ్వరి దిగ్భ్రాంతి

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**అమరావతి,జనవరి 9( వెలుతురు):**
తిరుపతి తోపులాటలో భక్తుల మృతిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. తిరుమల తిరుపతి చరిత్రలో ఇటువంటి దుర్ఘటన ఎప్పుడూ జరగలేదన్నారు. ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా పాలక మండలి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర జరిగిన తోపులాటలో భక్తులు మృతి చెందడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టోకెన్ల కోసం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిన సందర్భంలో చోటుచేసుకున్న ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తన హృదయాన్ని కలచి వేసింది అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధితకుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేవుడా క్షమించు తగిన ఏర్పాట్లు చేయలేకపోయామంటూ నిర్వేదం వ్యక్తం చేశారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
- చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రాబోయే ఖరీఫ్ పంట నుంచి పంటల భీమా పథకం అమలు
- తల్లాడ మండలం నూతనకల్ లో ప్రాథమిక వ్యవసాయ
- సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం,
- గోదాంను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, జనవరి9, వెలుతురు:**
గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆ లోటును రైతుకు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌళిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలకు వెళ్లే ముందు జాగ్రత్త!



**న్యూఢిల్లీ, జనవరి 9 ( వెలుతురు):**
చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కోసం విదేశాలకు వెళ్లాలనేది చాలామంది రంగుల కల. అక్కడికి వెళ్తే తమ జీవితాల్లో వెలుగు నిండుతుందని సంపాదన బాగా ఉంటుందని, మంచి జీతాన్ని, జీవితాన్ని అనుభవించొచ్చుననే ఆశతో ఎక్కువమంది విదేశాలకు వెళ్లాలనుకుంటారు. అలాంటివారు ముందుగానే తగిన సమాచారం తెలుసుకోవాలి. ప్రపంచంలోని పలు దేశాలు ఇప్పుడు తమ దేశంలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర దేశాల వారిని ఆహ్వానిస్తున్నాయి. అక్కడి ప్రభుత్వాలు చదువుకునేందుకు కొన్ని రాయితీలు, చదువు పూర్తయిన తర్వాత తమ దేశంలో ఉద్యోగాలు చేసుకోవటానికి అవకాశాలు కల్పిస్తుండటంతో మన దేశం నుంచి లక్షలాది మంది విద్యార్థినీ విద్యార్థులు వెళు తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు కూడా. గతంతో పోలిస్తే నేడు మారుమూల ప్రాంతాల నుంచి కూడా 10 నుండి 15 మంది వరకూ విదేశాలకు వెళ్లిన వారు ఉంటున్నారు.

జీవనోపాధి కోసం: భవన నిర్మాణ రంగం, క్లీనింగ్, డ్రైవర్లుగా, సెక్యూరిటీ తదితర విభాగాల్లో పనిచేసేందుకు చాలామంది గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. మహిళలైతే ఇళ్లల్లో పనులు చేసేందుకు వె ళ్తున్నారు. విదేశాలకు వెళ్లిన వారు కారణాలు ఏమైనా అక్కడ పడే ఇబ్బందులు అనేకం ఉంటున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు స్వదేశానికి తిరిగి రావాలంటే నానా యాతనలు పడుతు న్నారు. అన్ని ధృవీకరణ పత్రాలు, వీసా, పాస్‌పోర్టు వంటివి ఉంటే ఇబ్బందులు ఉండవు. కానీ విదేశాలకు పంపుతామని కొందరు డూప్లికేట్ పత్రాలు సృష్టించటం, అక్రమ పద్ధతుల్లో పంపిస్తుండటం తో అక్కడికి వెళ్లిన వారు ఆ తర్వాత ఇబ్బందులు పడుతున్నారు.

అక్రమార్కులతో జాగ్రత్త: 'ఎంత ఖర్చయినా ఫర్వాలేదు.. విదేశాలకు వెళ్తే సంపాదించుకుని అప్పులు తీర్చుకోవచ్చు, పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు ఉంటుందని, ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశతో వెళ్తున్నారు. అలాంటి వారి ఆశలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు మోసగిస్తుంటారు. చదువు, ఉద్యోగం పేరుతో విదేశాలకు చాలా తక్కువ డబ్బుతో పంపిస్తామని కొందరు ఏజెంట్లు నమ్మి ముందే డబ్బులు తీసుకుంటారు. ఆ తర్వాత వీసా, పాస్‌పోర్టులు ఏర్పాటు చేయకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల అధీకృత ఏజెంట్లు, కన్సల్టెంట్ల ద్వారానే విదేశాలకు వెళ్లటం చాలా ఉత్తమం. సక్రమంగా వలస వెళ్ళని వారు జైలు పాలవ్వడం, జరిమానాలు కట్టాల్సి రావడం జరుగుతుంది. ఎలాగోలా విదేశాలకు వెళ్లాలనే ఆలోచన సరైంది కాదు. విదేశాలకు వెళ్లాలనుకునే వారు అధీకృత ఏజెంట్లు, కన్సల్టెంట్ల ద్వారానే వెళ్ళాలి. ఆ కంపెనీ వివరాలు పూర్తిగా తెలుసుకుని వీసా వచ్చాక మాత్రమే వెళ్ళాలి. ప్రతిదాన్ని ఒకటికి రెండుసార్లు ఆలోచించటం మంచిది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం: ఆకర్షణీయమైన హామీలతో కూడిన బ్రోచర్లను కొందరు ఆన్‌లైన్ మోసగాళ్లు సోషల్ మీడియాలో పెడుతున్నారు. యువత అవి చూసి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు. వీరి సమాచారాన్ని సేకరించిన ఆన్‌లైన్ మోసగాళ్ళు వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్‌క్రైంలకు పాల్పడే ముఠాలు కూడా పెద్దఎత్తున సైట్లలో పొంచివున్నాయి. అందువల్ల విదేశాలకు వెళ్లే వారికి అక్కడి విధివిధానాలపై అవగాహన చాలా ముఖ్యం. ఉన్నత చదువులు చదివి పై చదువుల కోసం వెళ్లే వారికి పెద్దగా ఇబ్బందులు ఉండవు. స్థానికంగా పరిశ్రమల్లో పనిచేసి, ఆ అనుభవంతో కంపెనీ సాయంతోనూ విదేశాలకు వెళ్లే వారికి అంతగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కన్సల్టెన్సీల ద్వారా విదేశాల్లో ఉద్యోగంలో స్థిరపడాలనుకునే వారికి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. డబ్బులు తీసుకుని విదేశాలకు పంపే సంస్థలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇబ్బడిముబ్బడిగానే ఉన్నాయి. అయితే కన్సల్టెన్సీలు నమ్మకమైనవి ఉన్నత శ్రేణికి చెందినవి కూడా ఉన్నాయి. కొన్ని మోసపూరితమైనవీ ఉన్నాయి. అందువల్ల మనం ఎంచుకునే సంస్థ, వ్యక్తులను సరిగ్గా పరిశీలించి ఎంపిక చేసుకోవాలి. కంపెనీ గతం, దీని ద్వారా వెళ్లిన అభ్యర్థుల సమాచారం, మిగతా వివరాలు తెలుసుకున్నాకే నిర్ణయం తీసుకోవటం మంచిది. కొన్ని కన్సల్టెన్సీలు తమ వ్యాపారం కోసం అభ్యర్థులను తప్పుడు మార్గాలు, నకిలీ ధ్రువపత్రాల సాయంతో విదేశాలకు పంపాలని చూస్తుంటాయి. అభ్యర్థులు కూడా తమ పని సులువుగా అవుతుందనే ఆశతో వారికి సహకరిస్తుంటారు. విదేశాల్లోని అధికారులు గుర్తిస్తే చాలా చిక్కుల్లో పడతారు. అందువల్ల నకిలీ ధ్రువపత్రాలతో వెళ్తే ఎప్పటికైనా ప్రమాదకరమే అనేది తెలుసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా మన భారతీయులు: మన భారతీయులు ప్రపంచమంతా విస్తరించివున్నారు. ఐక్య రాజ్యసమితి లెక్కల ప్రకారం ప్రపంచంలో ఇప్పటివరకూ అత్యధికంగా వలస వెళ్లిన వారు భారతీయులే. భారత్ తర్వాత మెక్సికో, రష్యా, చైనా, సిరియా ఉన్నాయి. భారతీయ విదేశాంగ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం 2020 విదేశాల్లోని ప్రవాస భారతీయులు, భారతీయ మూలాలున్న వారు 3.2 కోట్లు. ఇందులో భారతీయ పౌరసత్వం ఉన్న వారు సుమారు 1.4 కోట్లు, భారతీయ సంతతివారు 1.8 కోట్లు. అమెరికాలో ఎక్కువగా మనవారు 45 లక్షల మంది వరకూ ఉన్నారు. ప్రవాస భారతీయులు ఉన్న దేశాల్లో యూఎఇ, సౌదీ అరేబియా, అమెరికా, కువైట్, ఖతార్, ఒమన్, నేపాల్, మలేషియా,యూకే తదితర దేశాలు ఉన్నాయి. ఆ తర్వాత మారిషస్‌లో ఉన్నారు. మినీ ఇండియాగా చెప్పుకునే ప్రాంతాల్లో లండన్ సౌతాల్, మలేషియా రాజధాని కౌలాలంపూర్ బ్రిక్‌ఫీల్డ్స్, అమెరికా షికాగో నగరంలోని డెవాన్ ఎవెన్యూ, సింగపూర్, ప్యారిస్‌లోని రూదుఫాబో తదితర ప్రాంతాలను మినీ ఇండియాగా చెబుతుంటారు. ఇవి పాటించటం మేలు: అవకాశాలు మళ్లీ రావంటూ ఏజెన్సీలు తొందరపెట్టినా, ఒప్పించే ప్రయత్నం చేసినా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎంచుకున్న సంస్థ హిస్టరీ, ఇతర వివరాలు తెలుసుకోవాలి. వెళ్లాలనుకుంటున్న దేశం, అక్కడ జాబ్ ఆఫర్ చేస్తున్న కంపెనీ పూర్తి వివరాలు, జీతం ధృవీకరించుకోవాలి. ప్రతి విషయంలోనూ ఇచ్చిన సమాచారం వాస్తవమా? కాదా? బేరీజు చేసుకోవాలి. 'చాలామంది వెళ్తున్నారు' అనే భ్రమలో వెళ్లేందుకు సిద్ధపడితే ప్రమాదాల్లో పడతారు. బ్యాక్‌లాగ్స్ పూర్తిచేయలేక, పట్టా చేతిలో లేనివారు, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో వెళ్ళడానికి ప్రయత్నం చేస్తే అక్రమార్కుల బారిన పడి ఇబ్బందులు పడతారు. ఎవ్వరినీ గుడ్డిగా నమ్మొద్దు. ప్రాసెసింగ్ ఫీజు పేరుతో డబ్బులు అడగ్గానే ఇవ్వొద్దు.


## అలా అయితే ఇండియా కూటమి ముగించండి : ఒమర్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, జనవరి 9 ( వెలుతురు):**
జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా తనకు తెలిసినంత వరకు 'ఇండియా' బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. 'అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి' అని సూచించారు.

## సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.






## ఎమర్జెన్సీ విషయంలో నేను చేసిన పెద్ద తప్పు అదే : కంగనా

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవడం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ మూడు పర్యాయాలు ప్రధానిగా చేశారని.. ఆ సమయంలో ఎన్నో ఘటనలు చేటుచేసుకున్నట్లు గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

## రాంచరణ్ అభిమానులకు విజువల్ ఫీస్ట్‌గా గేమ్ ఛేంజర్ అన్‌ప్రెడిక్టబుల్ సాంగ్

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ . శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది శంకర్ టీం. తాజాగా ఈ మూవీ నుంచి అన్‌ప్రెడిక్టబుల్ సాంగ్ ను లాంచ్ చేశారు. గేమ్ ఛేంజర్‌లో రాంచరణ్ షేడ్స్ ఎలా ఉండబోతున్నాయో తెలియజేసే థీమ్‌తో కట్ చేసిన సాంగ్ అభిమానులకు బాగా కనెక్ట్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అద్వితీయ, బ్లేజ్ రాసిన ఈ పాటను ఎస్ థమన్, బ్లేజ్ పాడారు.ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్

మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.




## మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట



జర్నలిస్ట్‌పై దాడి కేసులో ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిన కోర్టు.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్ బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గత నెల 23న కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మోహన్ బాబు తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. కొడుకుతో గొడవల సందర్భంగా ఈ ఘటన జరిగిందని.. ఈ దాడికి బహిరంగంగా సదరు జర్నలిస్టుకు క్షమాపణలు కూడా చెప్పారని వెల్లడించారు. జర్నలిస్టులు బలవంతంగా ఇంట్లోకి వచ్చారని, కావాలని దాడి చేయలేదని కోర్టుకు తెలియజేశారు. మోహన్ బాబు నష్టపరిహారం చెల్లించేందుకు సిద్దంగా ఉన్నారని కోర్టుకు నివేదించారు. అయితే ఇంట్లోకి వచ్చినంత మాత్రాన జర్నలిస్టుపై దాడి చేస్తారా..? అంటూ మోహన్ బాబును కోర్టు ప్రశ్నించింది. మరోవైపు జర్నలిస్ట్ తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు. దాడి వల్ల ఐదు రోజులు ఆస్పత్రిలో ఉన్నారని..సర్జరీ జరుగడంతో నెల రోజులపాటు పైపు ద్వారానే ఆహారాన్ని తీసుకున్నట్టు కోర్టుకు తెలిపారు. జర్నలిస్టుపై దాడి చేయడమే కాకుండా కించపరిచారన్నారు. అతనికి కెరియర్ పరంగా కూడా నష్టం జరిగిందని చెప్పారు. అయితే కోర్టు ఈ ఘటనలో నష్టపరిహారం కావాలా..? జైలుకు పంపాలా అని జర్నలిస్ట్ తరపు న్యాయవాదులను అడిగింది. ప్రతివాదులు దాఖలు చేసే కౌంటర్‌లో అన్ని విషయాలు స్పష్టం చేయాలని ఆదేశించిన కోర్టు.. తదుపరి విచారణలో తీర్పును వెల్లడిస్తామని పేర్కొంది.

## శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్

తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహెూ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.



## సోషల్ మీడియాలో వేధింపులు

### పోలీసులను ఆశ్రయించిన మరో నటి

సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.



# విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా



**హైదరాబాద్,జనవరి 9 ( వెలుతురు):**

విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ 'ఈ-నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

# గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్



**కాన్పూర్, జనవరి 9 ( వెలుతురు):**

గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు. 12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా.. కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం రోజు తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని.. కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండింటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. ఓ కారుకు ఉన్న జెండా స్పష్టంగా లేదు. పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్‌లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తించామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. వాహనాల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# సీఎం చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతిలో ఘటన

**- అంబటి రాంబాబు**

**అమరావతి,జనవరి 9 ( వెలుతురు):**

చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యం వల్లే తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఘోర ప్రమాదం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనలో ఆరుగురు చనిపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే విచారణ జరిపి బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై చర్యలు తీసుకుంటేనే మరణించిన వారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొన్నారు. తిరుమల కొండపై వివాదాలు సృష్టించి, రాజకీయంగా వైసీపీని అణచివేసేందుకు టీటీడీ చైర్మన్, ఈవో, జేఈవో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరికి భక్తులకు సేవ చేయాలనే దృక్పథం లేదని విమర్శించారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కిందిస్థాయి సిబ్బంది సూచనలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తప్పిదం, మానవ లోపంతోనే తొక్కిసలాట జరిగిందని ఆరోపించారు. చైర్మన్ బీఆర్ నాయుడికి దేవుడి మీద భక్తి లేదని, వైసీపీ మీద పూర్తిగా విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కొండ మీద రాజకీయాలు చేసి జగన్‌ను అడ్డుకునే ప్రయత్నాలే చేశారని ఆరోపించారు. కొండ మీద పాపాలు, ద్వేషాలు కొనసాగితే ఇలాంటి ప్రమాదాలే జరుగుతాయని అన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు తెలుగుదేశం పార్టీ సేవలో ఉన్నారని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని కాపాడే యోధుడిగా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఈ ఘటనపై ఏం సమాధానం చెప్తారని అన్నారు.

# తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

- అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం
- కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా
- అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం
- బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా
- బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు
- అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం



**తిరుపతి,జనవరి 9( వెలుతురు):**

తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమాధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరపున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు.

భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

# జిహెచ్‌ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

- బకాయిల చెల్లింపు కోసం డిమాండ్
- పెట్రోల్ పోసుకుని కొందరు ఆత్మహత్యాయత్నం
- కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి




**హైదరాబాద్,జనవరి9( వెలుతురు):**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్‌ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

- బెయిల్ మంజూరు చేసిన కోర్టు



**న్యూఢిల్లీ,జనవరి 9( వెలుతురు):**

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

# సుప్రీంలో కెటిఆర్‌కు చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ,జనవరి9( వెలుతురు):**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.



# ఈనెలలోగా పౌర స్మృతి బిల్లును పాస్ చేస్తాం : సీఎం పుష్కర్ సింగ్ థామి

**బరేలీ, జనవరి 9 ( వెలుతురు):**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ థామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం థామి ప్రారంభించారు. 2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం థామి గతంలో తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com